హోమ్‌వర్కు మాసము **15.02.2016**

## హోమ్‌వర్కు వారము - 3

**హోమ్‌వర్కు – 'ఇప్పుడు బ్రాహ్మణ ప్రపంచం నుండి సోమరితనము మరియు నిర్లక్ష్యమునకు ధైర్యముతో వీడ్కోలు చెప్పే సంకల్పాన్ని తీసుకోండి.' – శివ భగవానువాచ**

**1. స్వమానము –** నేను ఈ సృష్టికి ఆధారమూర్తి మరియు ఉద్ధారమూర్త ఆత్మను.

– భవనమైనా, వృక్షమైనా, దాని ఆధారము గట్టిగా ఉంటేనే అది చాలాకాలం అచలంగా–నిశ్చలంగా నిలుస్తుంది. ప్రాకృతిక ఆపదలు కూడా వాటిని ఏమీ చెయ్యలేవు. ఇందుకు విరుద్ధంగా ఒకవేళ ఆధారము బలహీనంగా ఉన్నట్లయితే చిన్నిపాటి తుఫాను కూడా దానిని నేలమట్టం చేసేస్తుంది. మనం పూర్తి సృష్టికి ఆధారము. మన దివ్య గుణాలే దైవీ ప్రపంచానికి ఆధారము. ఒకవేళ మనమే సోమరిగా లేక నిర్లక్ష్యపు నిద్రలో నిద్రిస్తుంటే అజ్ఞాన అంధకారపు నిద్రలో ఉన్న ఆత్మలు ఎప్పుడు మేల్కొంటాయి?

**2. యోగాభ్యాసం –**

1. ఆధారమూర్త ఆత్మనైన నేను తిరగత్రిప్పిన కల్పవృక్ష వ్రేళ్ళలో కూర్చుని ఉన్నాను... శివబాబా నాపై తమ గుణాలు మరియు శక్తులను వర్షిస్తున్నారు... నేను ఈ గుణాలు, శక్తులను స్వయంలో నింపుకుని పూర్తి కల్పవృక్షంలోకి వ్యాప్తి చేస్తున్నాను... సర్వాత్మలు ఈ సద్గుణాలు మరియు శక్తులను పొంది గుణవంతులుగా, శక్తి సంపన్నులుగా అవుతూ ఉన్నారు....
2. ఉద్ధారమూర్త ఆత్మనైన నేను బాప్‌దాదాతో కలిసి పూర్తి విశ్వంలో పరిక్రమ చేస్తున్నాను... దుఃఖము, అశాంతితో భ్రమిస్తున్న ఆత్మలందరినీ ఉద్ధరిస్తున్నాను... అందరికీ ముక్తి–జీవన్ముక్తి మరియు గతి–సద్గతి దారి చూపిస్తున్నాను...

**3. ధారణ - ఉల్లాస ఉత్సాహములు**

– ఎక్కడ ఉల్లాస ఉత్సాహాలు ఉంటాయో అక్కడ సోమరితనము మరియు నిర్లక్ష్యము ఉండవు అని బాబా ఎప్పుడూ చెప్తూ ఉంటారు. కావున ఉల్లాస ఉత్సాహాల రెక్కలతో ఎగురుతూ ఉండండి, సతతం మీ గమ్యం వైపుకే సాగండి.

– మీ ఉల్లాస ఉత్సాహాలు పెరిగే 10 సంకల్పాలను మీ వద్ద తప్పక వ్రాసి పెట్టుకోండి.

**4. చింతన -**

– సోమరితనము మరియు నిర్లక్ష్యము అంటే ఏమిటి?

– వీటి గుర్తులు ఏమిటి?

– ఇవి వచ్చేందుకు ద్వారాలు ఏమిటి? (కారణాలు)

– సోమరితనము మరియు నిర్లక్ష్యము నుండి ముక్తి అవ్వడానికి ఉపాయము ఏమిటి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! ఒకసారి నిర్వైర్ అన్నయ్య ఎన్నోరోజులు రాత్రింబవళ్ళు సేవ చేసి మధువనానికి చేరుకున్నారు. బాబా అన్నయ్యను పిలిచి వెంటనే వారిని మరోచోటకు సేవకు వెళ్ళమన్నారు. 'బాబా, నేను కొంచెం విశ్రాంతి తీసుకుని వెళ్ళనా?' అని అన్నయ్య బాబాను అడుగగా అప్పుడు బ్రహ్మాబాబా వారితో చెప్పిన ఒక విషయాన్ని మనమందరమూ మనసులో, బుద్ధిలో వ్రాసుకోవాలి. బాబా అన్నారు, 'ఎప్పటివరకైతే మనం మన సత్యయుగి రాజధానిని స్థాపన చెయ్యమో, అప్పటివరకు విశ్రాంతి వద్దు.' కావున ఓ మహావీరులారా, లేవండి, సోమరితనము మరియు నిర్లక్ష్యమును త్యాగం చేసి మీ మహా కర్తవ్యంలో మునిగిపోండి.